## ఉగాది మినీకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 75/-పొందిన కథలు

అప్పిగాడు దుప్పటి తప్పించాడు.

ఆకాశం వళ్ళంతా కళ్ళు చేసుకు చూస్తూంది. సిగ్గేసి భూమి చీకటి కప్పుకుంది. చూపులకు చీకటి వెలిసిపోతుంటే భూమి తెల్లపోయింది. ఆపద్బాంధవిలా మంచు ముసుగేసింది. ఇప్పుడు తెల్లబోవటం కళ్ళ వంతయింది.

దగ్గరలో విడవని ఊళలు.

కామందు మంచం ఖాళీ. కామం_ మందు కలిపితే కామందు. మదం ఊరుమీద వెట.



దూరంగా ఊళ్ళో నీరసంగా కుక్క ఏడుపు.

ముసుగేసుకొని. మునగదీసుకొని వడ్ల రాశిమీద నరిసిగాడి పడక. అవును. ఆడి బతుకుమీద ముసుగు. మనుగడ మునగ దీసుకుపోయింది. కారణం.... కట్టుకున్నదా !" కామందా ?

ఒకప్పుడాడు నిప్పు. ఇప్పుడో ? నీళ్ళు.

ఒకప్పటికి ఇప్పటికి మధ్యలో అప్పుడెప్పుడో అందం ఆడింటికి నడిచి వచ్చింది. అప్సరసన్నారు. అంతోటి సుందరిసుట్టుపక్కలలేదన్నారు. ఆడదృష్ట వంతుడన్నారు. అసలాడికి అందవలసింది కాదన్నారు.

అందుకున్నాడు ఆసామి.

ఆసామికి అంతంత మాత్రంగా అందలా.

ఎంతెంత మాత్రంగా అందిందో చెప్పాలంటే....

హంగులకి రంగు లేశాడు. పరువు ప్రతిష్ట పరిచాడు. హోదా. డాబు. దర్పం సూపాడు. దొరకలా ! మోజన్నాడు.... సొమ్ములన్నాడు, సొమ్మన్నాడు అందలా! వల విసిరాడు. మచ్చు చల్లాడు. ఉచ్చు బిగించాడు. పడలా!!!

దిమ్మెత్తాడు. కథా! కలా!

తనడిగితే వెనుకడుగెయ్యటమా ? అడుగుదానికింత అహంకారమా? తక్కువ తనానికి తల బిరుసా ?? ఉన్నవాళ్ళకుండ వలసినవి చిన్నవాళ్ళకుండటమా ? ఇది అలగాదా ? కలిగిందా ?

కావాలని కాళ్ళ కడ్డంపడేవి .... కళ్ళప్పగిస్తే వళ్ళప్పగించేవి .... మనసంటే మంచం ఎక్కేవి ఎన్ని ? ఆ ఎన్నింటి కంటే ఇది ఎందులో ఎక్కువా ?

రోషం మీసం మెలేసింది. పౌరుషం ప్రతి రోమానికి పాకింది. పట్టుదల పిడికిళ్ళు బిగించింది. హుజం గర్జించింది. మదం కదం తొక్కింది. పంతం పెచ్చరిల్లింది.

ఏది ఏమైనా అందటమా ? అంతమా ? ఆసాంతం చూడాలి.

అనుకుంటే వెనకుంటంలేదు.

కబురెళ్ళింది. కాపురమా ? కన్నీళ్ళా ? రక్తా? ముడిపడ్డవాడి ముక్తా ? తల యెగరేస్తే తాళి మిగలదని.

గుండె గుబులుతో నింపాడు. భయం మొలకేశాడు. కడతేరిన కథలు కంచె కట్టాడు. పిరికి నెత్తురు పారించాడు. మొలక మానై మేనంతా పెన వేసుకుంది.

ఊహలోను, చేతలోను అడుగులోను ఆలోచనలోను అయినవాడి అపకారానికి రూపు దిద్దుకుంది.

ఆ స్థితి డోలాయమానం. అహం అవకాశాన్ని అంది పుచ్చుకుంది. డోలాయాన్ని ఒలిచేసి మిగిలినదాన్ని మంట కలిపేసింది.


అభిమానం గిజగిజలాడింది. గింజుకుంది. తన్నుకులాడింది. చేతగానితనం చేష్టలుడిగింది.

అవమానం అందలంమీద ఊరేగింది.

ఈ కథ పాకి తీగలుసాగి ఊరంతా అల్లుకుపోయి అయినవాడి చెవులు చిల్లులు పొడిచింది. ఆడి గుండెల్లో పుండు. మనసులో మంట. మెదడులో చెదలు.

ఆలోచనలు ప్రతీకారం చుట్టూ ప్ర[illegible]ణాలు. మోసం మొఖంచాటేసింది. [illegible]మానం కనుచాటయింది.

ఏదో ఒకటి చెయ్యాలి. ఏం చెయ్యాలి? తోచదు, తెలియదు. ఆ స్థితి అయోమయం. స్థిరత్వంలేని చూపు. పొంతనలేని ప్రవ



## జీవిత వివరాలు

జననం: 6-6-66 జన్మస్థలము పేరూరు. మండపల్లి తాలూకా చదువు ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరం కొనసాగుతున్నది. మూడవ నేత్రాన్ని ప్రసాదించే నాన్న విసుగు. కోపంలో కూడా అభిమానాన్ని పంచే అమ్మ. పోట్లాడుకుందుకు 'రాజి' అక్క. పెత్తనం చేసేందుకు 'శైల' చెల్లి వున్నారు.

—వీర్ల రమణ వాణి

ర్తన. రాయి రప్పని తన్నేవాడు. చెట్టు పుట్టలని తిట్టేవాడు, తిట్టుకునేవాడు. అడ్డం పడిన గొడ్డు గోదాని బాదేవాడు. కొన్ని రోజులకి వాడి ఆవేశానికి అలసట వచ్చింది.

అప్పుడాడి చూపులు చుక్కల్లోకి, ఆలోచనలు అనంతంలోకి. మనుషులకు కన్నెత్తడు. పన్నెత్తడు. అసలు తలే ఎత్తడు. ఊరుకి దూరమైపోయాడు. ఆడి నివాసం గొడ్లసావిడి. అవమానం అన్నం పంపితే తింటాడు, తినడు. అది ఆఖరికి ఆడి బతుకులో నిప్పు లోసింది. నీళ్ళోసింది.

అప్పిగాడి ఆలోచనల మార్గం మళ్ళింది. వాడి ఆనందాన్ని అందుకున్నై. వారం రోజులుగా ఆసామి మామూలు. వయసా ఊరుకోదు. ఆసామీ ఊరుకోడు.

కారణం .... !

ఆడు తన ఆనందాన్ని ఆశించాడా !?

కళ్ళబడితే కథ కట్టాల్సిందే.

కాదంటే తనుండడు. తనున్నాడు అంటే ......... తన ఆనందం ఆవిరై పోయిందా ....?

అప్పిగాడి ఆలోచనలలో మెలిక. వెన్నులో చురుకు. అనుమానం అదిరిపడి లేచింది. ఆవేశం చేతికి అడ్డం పడింది. కాలువ అడ్డుకుంది. బురద అంటుకుంది.

ఊరు కత్తిపోట్లు తిన్న శవంలా వుంది. చీకటి కావిలించుకుని కన్నీరు కారుస్తుంది. ఇల్లు మళ్ళి కాలబోయే బొగ్గులా వుంది.

ఆవేశం ఆగి ఊపిరి తీసుకుంది. నమ్మకం నిలబడింది. అంటుకున్న బురద కడుక్కుంటుంది.

తలుపు నవ్వడి. బయటపడ్డ వెలుగు. దానితో మనిషి పరుగు. అప్పిగాడ్ని పెనుభూతం ఆవరించింది. అది ఒక్క ఉదుటన గుమ్మంలో ఆగింది.

వాడి ఆనందం మంచంలో సిగ్గుమరచి పడుకొని వుంది. ఆ తీరు పెనుభూతానికి వెయ్యం పట్టించింది.

"సీతే...." గొంతు కోసిన కేక.

నిద్ర తుళ్ళిపడింది. సిగ్గు చీర సవరించుకుంది. భయం కళ్ళు నులుముకుంది. ఆశ్చర్యం మంచం దిగింది. ఆనవాలుకి అంతు చిక్కింది. అనుబంధం దగ్గరవబోయింది.

"ఎవడాడు ? ఎంతకాలంనుంచి ఈ నాటకం" నమ్మకం నరాలు నూరింది.

అయోమయంగా ఆగింది.

"ఏమిటి నువ్వనేది ?" అమాయకత్వం అడిగింది.

"ఎంత నంగనాచివే ? దొంగ......."

బూతులే వచ్చిన భూతం.

విశ్వాసం విస్తుబోయింది.

అహంకారం కళ్ళు తెరచింది. నెత్తుటి కళ్ళలో నీడ చూసుకుంది. కోపం కసిని లేపింది. కసి పళ్ళ సందున పదును నూరుకుంది. ప్రతీకారం పగను తట్టింది. పగ కత్తిపీట అందుకుంది.

"అమ్మో!" అన్న ఆర్తనాదం సగానికి తెగింది.

అహంభావం ఆయుధాన్ని దూరం విసిరేసింది.

ఖాళీఅయిన ట్రంకుపెట్టె ఖంగుమంది.

మృగత్వం మోతవైపు చూసింది.

వాడి మెదడులో మెరుపు. గుండెల్లో పిడుగు. కళ్ళల్లో కుంభవృష్టి. అంతే: అప్పిగాడు కుప్పలా కూలిపోయాడు.

---

గవర్నమెంట్ హాస్పిటల్ ఆ ఉదయం చాలా కంగారుగా వుంది. స్టాఫ్ అంతా ఎవరి పనులు వారు శ్రద్ధగా నిర్వర్తిస్తున్నారు. ఆ ఆసుపత్రి వాతావరణమే పూర్తిగా మారిపోయింది.

దీనికంతటికీ కారణం— మంత్రిగారు ఆ ఉదయమే అపెండిసైటిస్‌కి ఆపరేషన్ చేయించుకోబోతూండడం. ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ బెడ్ మీద పడుకొని ఉన్నారు మంత్రిగారు.

